


సోమవారం 24 నవంబర్ 2025 | పేజీలు : 10







02

# మహిళా సంక్షేమానికి మరో అడుగు



## కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను మరిచిన రేవంత్ సర్కార్

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను చట్టబద్ధంగా కల్పించాలి....

బీసీ సంక్షేమ సంఘం కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు మణికంఠ...

బీసీ సంఘాల జేపీసీ ఆధ్వర్యంలో జీఓ కాపీల దగ్ధం...

03






## ఘనంగా సత్య సాయిబాబా శత జయంతి వేడుకలు



# ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు



మొలచింతలపల్లి గ్రామం లో డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను పూర్వ విద్యార్థి స్వేరో సమస్త సభ్యుడు విక్రమ్ ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా సొంత గ్రామంలో నిర్వహించారు స్వేరో సంస్థ పూర్వ విద్యార్థి విక్రమ్ మాట్లాడుతూ. స్వేరో జ్ఞాన యుద్ధభేరి బహిరంగ సభ కొల్లాపూర్ లో 2021 సంవత్సరం మార్చి 28న రాజా గారి బంగ్లా ముందు భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి పల్లె పల్లెల్లో స్వేరో జెండాలు ఎగరవేసి కొల్లాపూర్ గడ్డలో స్వేరో మీటింగ్ను జ్ఞాన యుద్ధభేరి జ్యోతి వెలిగించిన నాయకుడు

ప్రతి పల్లెను పలకరిద్దాం జ్ఞాన సమాజాన్ని నిర్మిద్దాం

గురుకుల పూర్వ విద్యార్థులతో స్వేరో సోషల్ వెల్ఫేర్ సంస్థ

13 ఏళ్ల చిన్నారి మలావత్ పూర్ణిమ ఎవరెస్టు శిఖరంపై స్వేరోజెండా

ప్రపంచ నలుమూలలలో స్వేరో.. ఆయన వ్యక్తి కాదు ఒక ఆయుధం

లక్షలాది మంది పేద విద్యార్థులకు స్వేరో లో ఉచిత విద్య

గురుకుల పాఠశాలలో ఆయన లేని లోటు

08







## ఘనంగా పెద్ద వార్వల్‌లో సత్య సాయి బాబా శతజయంతి వేడుకలు

గండీడ్ నవంబర్ 23(ప్రజా జ్యోతి) పెద్ద వార్వల్ గ్రామంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వంద శతాబ్ది జయంతి వేడుకలను శ్రీ సత్య సాయి బాబా భజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్ మరియు పెన్లు పంపిణీ చేశారు. అలాగే, గ్రామంలో సేవలు అందిస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు బెడ్‌షీట్లు, బ్లాంకెట్లు అందజేశారు. సేవా కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భజన మండలి సభ్యులు పాల్గొని సేవా భావాన్ని మరింతగా చాటారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ కయ్య రఘు, నరేష్, వెంకటేష్, నరసింహారావు, మొగులయ్య, రామకృష్ణ, ప్రవీణ్, సింహాద్రి, సాయన్న, గౌడ్ మహేష్, మల్లేష్, ఆదిత్య తదితర భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# మహిళా సంక్షేమానికి మరో అడుగు

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**

మహిళా ఉన్నతి - తెలంగాణ ప్రగతి - ఇందిరా మహిళా శక్తి సారే పంపిణీ కార్యక్రమంలో మహిళాభివృద్ధి పై జ్ఞానోదయం కలిగించిన రాష్ట్ర ఆప్కారి, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగ ఆదివారం కొల్లాపూర్ నియోజకవర్గానికి సంబంధించిన వీపనగండ్ల, చిన్నంబావి, పానగల్ మండలాకు సంబంధించిన మహిళా సంఘాల సభ్యులకు మండల కేంద్రంలో మంత్రి చేతుల మీదుగా చీరలు, లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఇప్పటికే కొన్ని అమలు చేయడం జరిగిందని, మిగిలిన వాటిని సైతం అమలు చేయడం జరుగుతుందన్నారు. 500 కే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కార్యక్రమం ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్నప్పటికీ సాంకేతిక కారణాల వల్ల కొంతమంది లబ్ధిదారులకు అందడం లేదని వాటిని క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించి త్వరలోనే అర్హులందరికీ అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

మహిళలకు ఆర్టీసీలు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని దీనివల్ల మహిళలు తమ బంధువుల ఇళ్లకు వెళ్లడం, దైవదర్శనాలు, పర్యాటక ప్రాంతాలు తిరిగి రావచ్చని దానివల్ల మహిళలు ప్రపంచంలోని అనేక కొత్త విషయాలను నేర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాయితీ రుణాలు, వ్యాపారాలు చేసుకునేందుకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్, సోలార్ పవర్, మహిళా క్యాంటీన్ వంటి అన్ని రంగాల్లో ప్రభుత్వం భాగస్వాములను చేస్తుందన్నారు.

తాత ముత్తాతల నుండి కష్టపడుతున్న ప్రభుత్వము తరపున అనేక సంక్షేమ కార్యక్రమాలు ఉచితాలు ఇస్తున్నా ఇప్పటికీ అనేక కుటుంబాలు ధనవంతులు కాకపోవడానికి ప్రధాన కారణాలను ఉదాహరణలతో వివరించారు ఆర్థిక స్తోమత లేకున్నా లక్షలు ఖర్చు చేసి పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చదివించడం, సరైన శారీరక శ్రమ, వ్యాయామం లేకపోవడంతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో లక్షలు ఖర్చు చేస్తుండటం, పుట్టు చీర, పుట్టు పంచె ఫంక్షన్ లు అని పోటాపోటీగా లక్షల్లో ఖర్చు చేస్తూ ఎంత సంపాదించిన, ప్రభుత్వం ద్వారా ఎన్ని ఉచితాలు ఇచ్చిన అప్పుల పాలవుతున్నారని వివరించారు. పోటీ పరీక్షల్లో మంచి మార్కులు సంపాదించి ఉపాధ్యాయ పోస్టుకు అర్హత సాధించిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో బోధిస్తారని, పోటీ పరీక్షల్లో రాణించలేని, అంతంత పరిజ్ఞానం ఉన్న వాళ్ళు ప్రైవేట్ పాఠశాలల్లో బోధిస్తారు. అలాంటప్పుడు పిల్లలను ఉత్తమ ఉపాధ్యాయుల వద్ద పాఠాలు నేర్చుకునేందుకు పంపకుండా నాణ్యతలేని ప్రైవేట్ పాఠశాలలకు పంపించి లక్షల్లో ఖర్చు పెట్టి అప్పుల పాలవడం ఎంతవరకు సమంజసమని మహిళలను ప్రశ్నించారు. ఇప్పటికైన మహిళలు విజ్ఞతతో ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పాటించడం, ప్రతి రోజు ఇంటిల్లిపాది కనీస వ్యాయామాలు చేయడం, అనవసర ఆర్భాటాలు, ఖర్చులు చేయకుండా విజ్ఞతతో ఆలోచించి కోటీశ్వరులు కావాలని మహిళలను సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదరపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు ఇందిరమ్మ సారి ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. మహిళలు ఆర్థికంగా బాగుపడాలని ప్రభుత్వం ద్వారా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందిస్తూ సహకారం చేస్తుందన్నారు. మహిళలకు ఇస్తే కుటుంబం బాగు చేస్తుందని మహిళలకే క్యాంటీన్ లు, పెట్రోల్ బంక్ లు, ఇందిరమ్మ ఇళ్లు, రాయితీ రుణాలు తదితర అన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలు మహిళలకే ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్ డి ఓ సరోజ, వీపనగండ్ల, చిన్నంబావి, పాన్గల్ మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మహిళా సమాఖ్య మండల అధ్యక్షులు, మహిళా సంఘాల సభ్యులు, మండల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలలో బ్లడ్ డొనేషన్ చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు కారంగి బ్రహ్మయ్య

**కొల్లాపూర్ నవంబరు 23 ప్రజా జ్యోతి**

డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలో బ్లడ్ డొనేషన్ చేస్తున్న స్వేరో సమస్త నెట్వర్ రాష్ట్ర అధ్యక్షులు పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరం గ్రామం నివాసి కారంగి బ్రహ్మయ్య. మాట్లాడుతూ రాష్ట్రంలో స్వేరో నెట్వర్క్ గురుకుల పూర్వ విద్యార్థుల ను ఏకతాటి మీదికి తెచ్చి 2021 సంవత్సరం మార్చి 28న కొల్లాపూర్ నియోజక వర్గం గడ్డలో రాజా గారి బంగ్లా దగ్గర భారీ బహిరంగ సభకు తన వంతుగా సొంత డబ్బులు స్వేరో నెట్వర్కు డొనేషన్ చేసి బహిరంగ సభను వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి కొల్లాపూర్ గడ్డపై స్వేరోజెండాను ఎగరవేసి స్వేరో పూర్వ విద్యార్థులను ఏకం చేసి సభను ఎన్నో ఒడిదుడుకుల ఎదుర్కొని బహిరంగ సభను విజయవంతం చేశామని మాట్లాడారు. స్వేరో అనే ఆయుధాన్ని ప్రపంచానికే చాటిచెప్పిన కొల్లాపూర్ నడిగడ్డలో జరిగిన జ్ఞాన యుద్ధభేరి బహిరంగ సభ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గతంలో తెలంగాణ గురుకుల పాఠశాల సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న సమయంలో గురుకుల విద్యార్థులను ఉన్నత శిఖరాలకు అందే విధంగా ఉన్నత విద్య సదుపాయాలు కల్పించి ప్రపంచంలో స్వేరో పదానికి రూపురేఖలుగా తీర్చి దిద్దిన చరిత్ర స్వేరో నెట్వర్క్ ఉన్నదని మాట్లాడారు. గిరిజన తండాల నుండి ఢిల్లీ వరకు ఎదిగిన స్వేరోబిడ్డ



గిరిజన ముద్దుబిడ్డ ఎవరెస్టు శిఖరాన్ని ఎక్కి స్వేరో జెండా ప్రపంచానికి చాటి చెప్పిన గురుకుల విద్యార్థిని పూర్ణిమ.

అనేకమంది పేద విద్యార్థులకు ఉన్నత విద్యా చదువు అన్ని అందించి ఇంటర్నేషనల్ లో డాక్టర్ లాయర్ ఇంజనీరింగ్ పైలెట్ ఎన్నో ఉద్యోగాలలో జీవన ఉపాధి కల్పించిన మహనీయులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. ఆయన మారుమూల ప్రాంతమైన అల్లంపూర్ నియోజకవర్గం తాలూకా గ్రామం లో 1967 సంవత్సరం నవంబర్ 23న జన్మించారు. ఆయన ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఐపీఎస్ లో విజయాలు సాధించిన తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీకి ఎన్నో సేవలు అందించి తిరిగి రాజకీయంలో అడుగుపెట్టి ప్రజల గుండెల్లో నిలిచిన మహనీయుడు. ఆయనను స్ఫూర్తి దాతగా తీసుకొని ఉరుకుల విద్యార్థులు అనేక విజయాలు సాధించి ప్రపంచానికే వెలుతురుగా చూపించిన సాంకేతికాలు ఎన్నో ఉన్నాయి. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేరు మీద షార్ట్ ఫిలిం బహుజనుడు అనే టైటిల్ తో దర్శకత్వం నిర్మాత కర్త కర్మ క్రియ అధ్యక్ష వహించి ఆయన జీవిత చరిత్రను సినిమా రూపంలో ప్రపంచానికి చూపించిన తెలంగాణ స్వేరో నెట్వర్క్ ఆర్గనైజ్ రాష్ట్ర అధ్యక్షులు కారింగి బ్రహ్మయ్య ఆయన వంతుగా సినిమాకు సొంత డబ్బులు ఖర్చు పెట్టి సినిమాను తీశారు. ఆయన జన్మదిన వేడుకల్లో బ్లడ్ డొనేషన్ చేస్తూ జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు.

# నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష ప్రశాంతం



**కల్వకుర్తి, నవంబర్ 23 (ప్రజా జ్యోతి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రములో ఆదివారం నిర్వహించిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ఎంఎంఎస్) రాతపరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్ష రాశారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మూడు పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో మొత్తం 747 మందికి గానూ 706 మంది విద్యార్థులు హాజరయ్యారు. 41 మంది గైర్హాజరయ్యారు. జడ్పీ హైస్కూల్ బాలుర, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ హైస్కూల్ పాఠశాలల్లో ఈ పరీక్షలు నిర్వహించారు. జిల్లా పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

# యువకుని పై ఫోక్సో కేసు నమోదు

## యువకుడు మైనర్ బాలిక పై అఘాయిత్యానికి పాల్పడిన వైనం

## ఎస్సై సద్దాం హుస్సేన్

**అచ్చంపేట నవంబర్ 23( ప్రజా జ్యోతి)** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో ఒక కాలనికి చెందిన యువకుడు మైనర్ యువతీ పై అఘాయత్యానికి పాల్పడిన సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఎస్సై వివరాల మేరకు ఇలా ఉన్నాయి. పట్టణ కేంద్రంలోని ఒక కాలనీకి చెందిన (17) సంవత్సరాల మైనర్ బాలిక పై అదే కాలనీకి చెందిన (28) సంవత్సరాల యువకుడు అఘాయిత్యానికి పాల్పడ్డాడని యువతి తల్లిదండ్రులు పిఎస్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని సద్దాం హుస్సేన్ పేర్కొన్నారు. అన్ని కోణాల్లో దర్యాప్తు నిర్వహించి యువకుని పై ఫోక్సో చట్టంతోపాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం జరిగింది ఆయన వివరించారు. కాగా మైనర్ యువతికి మాయమాటలు చెప్పి అఘాయిత్యానికి పాల్పడ్డాడని ఎస్సై సద్దాం హుస్సేన్ స్పష్టం చేశారు . ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడిన ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎస్సై హెచ్చరించారు.



# సాయిబాబా శతజయంతి ఉత్సవాల్లో ఆధ్యాత్మిక ఛాయలు

## పాల్గొన్న ఎమ్మెల్యే యెన్నం శ్రీ నివాస్ రెడ్డి

**మహబూబ్నగర్, నవంబర్ 23 (ప్రజా జ్యోతి బ్యూరో )** మహబూబ్ నగర్ నగరంలోని వేంకటేశ్వర కాలనీలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పుట్టపర్తి సాయిబాబా శతజయంతి ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సాయిబాబా దేవాలయంలో ప్రతిధ్వనించిన భజనల నడుమ ఎమ్మెల్యే కాసేపు భక్తులతో కలిసి భక్తి స్ఫూర్తిలో లీనమయ్యారు. సాయినాథుని నామస్మరణతో పరిసరాలు ఆధ్యాత్మిక కాంతులతో నిండిపోయాయి. భక్తుల హృదయాల్లో సాయిబాబా అనుగ్రహం ప్రత్యక్షమైందన్న భావం అలుముకుంది. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "ప్రేమే నా మతం, సేవే నా ధర్మం అని బోధించిన సాయిబాబా జీవితం మానవాళికి శాంతి, సోదరభావాన్ని ప్రసాదించే మార్గదర్శక దీపం" అని అన్నారు. కులమత భేదాలు లేకుండా సమస్త జీవుల పట్ల కరుణ, సేవా భావం చూపాలని పౌరులకు పిలుపునిచ్చారు. మానవ సేవే మాధవ సేవ అనే సిద్ధాంతాన్ని ప్రతీ వ్యక్తి జీవన విధానంగా మార్చుకోవాలని సూచించారు. ఈ శతజయంతి ఉత్సవాలు భక్తుల హృదయాల్లో కొత్త ఆధ్యాత్మికోత్సాహాన్ని నింపాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం



సాయి సేవా సమితి తరఫున ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తిరుమల వెంకటేష్, సాయి సేవా సమితి సభ్యులు మనోహర్ రెడ్డి, హన్మంతు రెడ్డి, రంగయ్య, లక్ష్మయ్యతో పాటు అనేక మంది భక్తులు పాల్గొన్నారు.

# కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను మరిచిన రేవంత్ సర్కార్

**కల్వకుర్తి నవంబర్ 23(ప్రజా జ్యోతి):** రేవంత్ సర్కార్ ఎన్నికల్లో కామారెడ్డి వేదికగా బీసీ లకు ఇచ్చిన డిక్లరేషన్ హామీను మరిచిందని బీసీ సంక్షేమ సంఘం కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు మణికంఠ ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీఓ ఎంఎస్ నెంబర్ 46 పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ద్వారా ఈనెల 22న పాత పద్ధతి ప్రకారం ప్రకటించిన ఎన్నికల రిజర్వేషన్లతో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని నిరసిస్తూ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు ఆదివారం బీసీ సంక్షేమ సంఘం కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు మణికంఠ కల్వకుర్తి పట్టణంలోని బీసీ సంఘాల జేఏసీ నాయకులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జీఓ కాపీలను రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి అందజేశారు. అనంతరం పట్టణంలోని మహబూబ్ నగర్ ప్రధాన చౌరస్తాలో బీసీ సంక్షేమ సంఘం కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు మణికంఠ, బీసీ సంఘాల జేఏసీ నాయకులతో కలిసి జీఓ కాపీలకు నిప్పంటించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను చట్టబద్ధంగా కల్పించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో కంటే ముందు ఓట్ల కోసం కామారెడ్డి వేదికగా బీసీ లకు డిక్లరేషన్ చేసి అధికారం చేపట్టాక బీసీ డిక్లరేషన్ ను అమలు



చేయకుండా బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండున్నర కోట్ల బీసీలు 42 శాతం రిజర్వేషన్ల కోసం అనేక పోరాటాలను నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తుంటే అధికార కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాజకీయ పార్టీలకతీతంగా బీసీలందరూ ఏకమై 42 శాతం బీసీ రిజర్వేషన్ల హక్కులను సాధించుకోవడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఒకరి వద్ద చేయి చాపి అడుక్కునే వస్తువు కాదు,ఎవరి బిక్ష అంతకంటే కాదని ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం కల్పించిన హక్కు అని అన్నారు.బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తేనే విద్యా,ఉద్యోగ రాజకీయ,ఆర్థిక సామాజికంగా సమాజం గౌరవం దక్కడంతో పాటు రాజ్యాధికారం లభిస్తుందని పేర్కొన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని నమ్మించి ఓట్ల కోసం సీట్లు సంపాదించుకొని బీసీ జాతిని ద్రోహం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గ్రామాల్లో తిరుగనివ్వకుండా బొంద పెడతామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దయ్యయాదవ్,ఊర్కొండ మండల బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ మేకల శ్రీనివాసులు, జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్,బీసీ సంఘాల జేఏసీ నాయకులు కానుగుల జంగయ్య,చందు ముదిరాజ్,రాములు యాదవ్, యాదయ్యగౌడ్,రాజు, తిరుమలేష్,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నూతన నాగర్ కర్నూల్ డీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్యే వంశీకృష్ణ ను మర్యాదపూర్వకంగా కలిసిన వెల్దండ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతులాల్ నాయక్

**వెల్దండ (ప్రజా జ్యోతి ) నవంబర్ 23:** నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ కు నాయకులు, కార్యకర్తల శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, పర్వత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ, జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి వంశీకృష్ణ నాయకత్వం మరింత సహాయకారిగా ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ విస్తరణ, దిశగా నూతన డీసీసీ అధ్యక్షుడు సమర్థంగా పనిచేస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొయ్యల పుల్లయ్య పాల్గొన్నారు.

## కొత్తపల్లి వరహాంజనేయ స్వామి ఆలయ రథోత్సవం జాతర




### -అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సంపత్ కుమార్

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) నవంబర్ 23** :అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ మాట్లాడుతూ థిత్తినొని దొడ్డి నుండి కొత్తపల్లి కి బిటి రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తా హామీ ఐజ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఈనెల 20 వ తేదీన మొదలైన శ్రీ వరాహ ఆంజనేయ స్వామి రథోత్సవ కార్యక్రమం మరియు బండలాగు పోటీలు ఓపెన్ కబడ్డీ టోర్నమెంట్ చేతిరాళ్ల పోటీలు కొత్తపల్లి గ్రామ మరియు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ఏ సంపత్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరవగా బండలాగుడు పోటీల్లో మొదటి బహుమతి 40 వేల రూపాయలు మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ద్వారా అందించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఐజ కి చెందిన ముఖ్య నాయకులు సంకపురం రాముడు,షేక్షావల్లి ఆచారి,చిన్న అనుమంతు మండల అధ్యక్షుడు జయన్న,భూపురం నరసింహ,శ్రీధర్ మరియు మునిస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా క్రీడాకారులు ఒలింపిక్స్‌లో పతకాలు సాధించాలి

### -జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి స్వాములు




**కల్వకుర్తి, నవంబర్ 23 (ప్రజా జ్యోతి):** నాగర్‌కర్నూల్ జిల్లా క్రీడాకారులు ఒలింపిక్స్‌లో పతకాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు నాగర్ కర్నూలు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల లో నిర్వహించిన క్రాస్ కంట్రీ పోటీల్లో జిల్లాలోని 27 మండలాల నుండి సుమారు 150 మంది బాలురు, బాలికలు 2 కిమీ., 4 కిమీ., 6 కిమీ., 8 కిమీ., 10 కిమీ. విభాగాల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు బంగారు, వెండి, కాంస్య పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడల వల్ల విద్యార్థులు మానసిక, శారీరక, మేధో పరమైన అభివృద్ధి సాధిస్తారని, అలాగే చెడు అలవాట్లకు దూరంగా ఉంటారని చెప్పారు. జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులు వచ్చే జనవరి 4న హైదరాబాద్‌లోని జిఎంసి బలయోగి మెయిన్ అథ్లెటిక్స్ స్టేడియంలో జరగబోయే 11వ తెలంగాణ స్టేట్ క్రాస్ కంట్రీ చాంపియన్‌షిప్‌లో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బిక్షపతి యాదవ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ప్రసాద్, కోచ్‌లు మరియు డైరెక్టర్లు మల్లేశ్, జ్యోతి, అరుణ, జాఫర్, జోన్సీ శ్రీనివాస్, చంద్రశేఖర్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మోడీ నిరంకుశ వైఖరిని ఖండిస్తున్న సిఐటియు

## లేబర్ కోడ్లు రద్దు చేసేదాకా పోరాడుతాం

### సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు




**కల్వకుర్తి, నవంబర్ 23 ( ప్రజా జ్యోతి) :** మోడీ ప్రభుత్వం నిరంకుశగా 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చి నవంబర్ 21 నుంచి అమలు చేయటానికి పూనుకోవడంతో ఇది కార్మిక వర్గంపై తీవ్ర ప్రభావం చూపుతోందని

సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు అన్నారు. ఆదివారం పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో మోడి నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ ను దగ్దం చేశారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు అంజనేయులు మాట్లాడుతూ స్వాతంత్రం రాకముందు నుంచి ఎన్నో త్యాగాలు చేసి ఎనిమిది గంటల పని దినం, సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు, సమ్మె చేసే హక్కులను పోరాడి సాధించుకున్న ఈ హక్కులను స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వం కూడా కార్మికుల హక్కులకు ఆటంకం కలిగించలేదన్నారు. కేంద్రంలో అధికారం లో ఉన్న మోడి ప్రభుత్వం కార్మికులపై మెడపై కత్తి పెట్టి కార్పొరేట్ శక్తులకు లాభం చేకూర్చే విధంగా వ్యవహరించడం దారుణమన్నారు. దేశంలో సంపద సృష్టిస్తున్నది నూటికి 90 శాతం ఉన్న అసంఘటిత రంగం కార్మికులే అన్నారు. లేబర్ కోడల వల్ల దేశ సంపద పెరుగుతుందని 2047 నాటికి ప్రపంచ దేశాలలో కెల్లా అత్యంత సంపద కలిగిన దేశంగా భారత్ అవతరిస్తుందని మోడీ తప్పుడు మాటలు చెబుతున్నారని దుయ్యబట్టారు. లేబర్ కోడుల వల్ల కార్మికులకు ఉన్న హక్కులు కోల్పోయి కాంట్రాక్టు వ్యవస్థ ఇంకా బలపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 300 మంది కంటే తక్కువ కార్మికులు ఉన్న పరిశ్రమలలో కార్మికులను తొలగించే విధంగా చట్టాలు చేయడం బాధాకరమైన్నారు. సంఘం పెట్టుకునే హక్కు, వేతనం సరిపోకపోతే సమ్మె చేసే హక్కు లాంటివి లేకుండా అభద్రత లోకి కార్మిక వర్గం నెట్టబడతారని అన్నారు. పార్లమెంట్లో సంఖ్యాబలం ఉందని గత ఐదు సంవత్సరాల క్రితం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను రూపొందించి, అమల్లోకి తేవాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలను సిఐటియు ఐక్యం చేసిందన్నారు. సిఐటియు పోరాటాల వల్ల ఐదు సంవత్సరాలు ఆగిన ప్రభుత్వం నేడు బీహార్ ఎన్నికల అనంతరం లేబర్ కోడులను అమలు చేయటానికి ప్రయత్నిస్తుందన్నారు. ప్రజాస్వామికవాదులు, కార్మిక సంఘాలు లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ క్షేత్రస్థాయి వరకు పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కల్వకుర్తి మండల కార్యదర్శి బాలయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చింత ఆంజనేయులు, సిపిఎం జిల్లా నాయకులు ఏపీ. మల్లయ్య, యాదయ్య, కేవీపీఎస్ నాయకులు చంద్రయ్య, సిఐటియు నాయకులు బీరయ్య, నరేష్, కృష్ణ, బాలస్వామి, మల్లేష్ బీసీ సంఘం నాయకులు పెద్దయ్య యాదవ్, అంజయ్య గౌడ్, సామాజిక ఉద్యమ నాయకులు సుధాకర్ తదితరులు పాల్గొని మద్దతు తెలిపారు.




## పెద్దాపూర్‌లో ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ

**వెల్దండ (ప్రజా జ్యోతి) నవంబర్ 23:** వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ఆదివారం మహిళా సమైక్య సిసి విమల, గ్రామపంచాయతీ కార్యదర్శి సైదమ్మ, కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ ప్రారంభించారు. ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు, తెల్ల రేషన్ కార్డు ఉన్న మహిళలకు చీరలను పంపిణీ చేశారు. అనంతరం కేశమల్ల కృష్ణ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా సంక్షేమ పథకాలపై తెలంగాణ ఆడబిడ్డలు హర్షం వ్యక్తం చేస్తున్నారు అన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు మరింత చేరువ అవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం వివో లు జంగమ్మ, పద్మ, మహిళా సంఘం సభ్యురాలు విజయ, సంఘం సభ్యులు, గ్రామ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా

### ఉప్పల ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్

**వెల్దండ( ప్రజా జ్యోతి) నవంబరు 23:** ఆర్ఎస్ ప్రవీణ్ జన్మదిన సందర్భంగా నిర్వహించిన జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ వెల్దండ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బిఆర్ఎస్ అన్ని మండలాల, అన్ని గ్రామాల కార్యకర్తలు, నాయకులతో కలిసి కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా వృద్ధులకు దుప్పట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుట్ట రాంరెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, వెంకటేశ్వరరావు, అనిల్ కుమార్, ముక్తాల శేఖర్, నిరంజన్, జోగయ్య, జంగిలి యాదగిరి, అశోక్, ప్రసాద్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.




# సంఘ అభివృద్ధికి కృషి చేస్తున్న నేతలకు గ్రామస్తుల ఘన సన్మానం



**గండీడ్ నవంబర్ 23(ప్రజా జ్యోతి)** గ్రామంలోని మత్స్యకారుల సహకార సంఘం సభ్యులు మచ్చ పారిశ్రామిక సహకార సంఘ జిల్లా చైర్మన్ గోనెల శ్రీనివాసులును ఈరోజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, సంఘ సభ్యులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సన్మాన కార్యక్రమంలో మాట్లాడిన గోనెల శ్రీనివాసులు, మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరిస్తూ, సంఘానికి మరిన్ని అభివృద్ధి అవకాశాలు తీసుకురావడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. మత్స్యకారుల జీవన ప్రమాణాల మెరుగుదలకు అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైత్రి యాదవ్, గుండె ఆంజనేయులు, గేనెల రాములు బీజేవైఎం అధ్యక్షుడు రవీందర్ రామకృష్ణ దేవన్న హరికృష్ణ శ్రీనివాస్ కృష్ణ తిరుమలయ్య పి వెంకటేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు. గ్రామ మత్స్యకారులు తమ సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న శ్రీనివాసులను సన్మానించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

# మనిషిలో దేవుడు ఉంటాడు

### -భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జయంతి వేడుకలు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) నవంబర్ 23:** ఎర్రవల్లి మండల కేంద్రంలో పదవ బెటాలియన్ లో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జయంతి ఘనంగా నిర్వహించ బడింది. ఈ కార్యక్రమం బాబా బోధనలు మరియు సేవా సూత్రాలపై నివాళులు అర్పించడంతో సాగింది. ఈ సందర్భంగా కమాండెంట్ ఎం జయరాజు మాట్లాడుతూ.. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు అన్య మతాలను గౌరవించడం, ఆదరించడం వంటి విలువలను బోధిస్తూ ఎన్నో మంచి కార్యక్రమాలు చేశారు. తన భక్తి,ప్రార్థనలు, బోధనలతో ప్రజలను సన్మార్గం వైపుకు మార్గదర్శకం చేశారు. తను ఎల్లప్పుడూ ఒక ప్రత్యేక మతస్తులను కాకుండా ఆపదలో ఉన్న ప్రతి పేదవాడికి విద్య, వైద్యం మరియు నీటిని అందించి ఎంతోమందిని ఆదుకున్నారు. సంపాదించు కోవడం దాచుకోవడం మాత్రమే తెలిసిన ఈ సమాజంలో తను మాత్రం తన భక్తి,ప్రార్థనలతో సంపాదించిన దాంట్లో దాచుకోకుండా నిరుపేదలకు సహాయం చేయడమే ముఖ్యమని, కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకొని ప్రతి ఒక్కరి హృదయాల్లో ఒక దైవ సమానమైన స్థానాన్ని పొందారు. భగవాన్ శ్రీ సత్య సాయిబాబా భౌతికంగా మన మధ్య లేకపోవచ్చుగాని తను చేసినపనులన్నింటిలోనూ మనకు ప్రత్యక్షమవుతాడుప్రతి ఒక్కరూ సమాజ సేవ చేస్తూ తమకు చేతనైనంత సహాయాన్ని కష్టాల్లో ఉన్నవారికి అందించాలని కమాండెంట్ సూచించారు సిబ్బంది అందరూ చురుకుగా పాల్గొని,ప్రేమ, సేవ, సానుభూతి వంటి విలువలను ఆచరణలో పెట్టేందుకు సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ కమాండెంట్ లు నరేందర్ రెడ్డి,పాణి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మత్తు మాయాజాలానికి చెక్

### - రూరల్ పోలీసుల విస్తృత సెర్చ్ ఆపరేషన్



**మహబూబ్నగర్, నవంబర్ 23 (ప్రజా జ్యోతి బ్యూరో )** మత్తు పదార్థాల నిర్మూలనకు మహబూబ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు రూరల్ ఎస్సై విజయ్ కుమార్ నేతృత్వంలో బీడీ టీం – డాగ్ స్క్వాడ్ సంయుక్తంగా ఈ చర్యలు చేపట్టాయి. కాళీ ప్రదేశాలు, అప్రాంతాలు, సందు ప్రాంతాలు, వంతెనల పరిసరాలు, పబ్లిక్ ప్లేసులు వంటి అనుమానాస్పద ప్రాంతాల్లో విస్తృతంగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. డాగ్ స్క్వాడ్ సహకారంతో అనేక ప్రదేశాలను పూర్తిగా తనిఖీ చేసి మత్తు పదార్థాలు దాచిపెట్టడం, రవాణా జరుగుతున్నాయా అనే అంశాలపై సమగ్ర పరిశీలన చేపట్టారు.

**ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ**

గాంజా, నార్కోటిక్ పదార్థాలు యువతను దారి తప్పించే ప్రమాదకరమైన మాదక ద్రవ్యాలు కావడంతో, వీటి కొనుగోలు – విక్రయాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాళీ ప్రదేశాలు, డార్క్ స్పాట్స్, అప్రాంతాలను నిరంతరం మానిటర్ చేస్తామని చెప్పారు. బీడీ టీం, డాగ్ స్క్వాడ్ సహకారంతో ఇలాంటి ఆపరేషన్లు నియమితంగా కొనసాగుతాయని తెలిపారు. ప్రజలతో మాట్లాడుతూ "మీ ప్రాంతంలో ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు, గాంజా వాసన, ప్యాకెట్లు లేదా అనుమానాస్పద పదార్థాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి" అని విజ్ఞప్తి చేశారు. యువత రక్షణ, సమాజ భద్రత కోసం నార్కోటిక్స్‌పై జీరో టాలరెన్స్ విధానాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నీటి సరఫరా 24 గంటల నిలిపివేత

### ప్రజలకు ముందస్తు హెచ్చరిక

**మహబూబ్ నగర్ నవంబర్ 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )** మహబూబ్ నగర్‌లోని క్రిస్టియన్ పల్లి ప్రాంతం వద్ద 1200 ఎంఎం పైపులైన్‌ను ఎన్‌హెచ్ రోడ్డు విస్తరణ పనుల భాగంగా మార్చడం జరుగుతున్నందున, మొత్తం 24 గంటల పాటు నీటి సరఫరా నిలిపివేయబడుతుంది అని మిషన్ భగీరథ గ్రిడ్ డివిజన్ కార్యనిర్వాహక అభియంత డి. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. నీటి సరఫరా నిలిపివేయబడే సమయం: 24-11-2025 సాయంత్రం 6:00 గంటల నుండి 25-11-2025 సాయంత్రం 6:00 గంటల వరకు, ఈ పైప్‌లైన్ మార్పిడి పనుల కారణంగా రాంరెడ్డి గూడెం నీటి శుద్ధి ప్లాంట్ నుండి వెళ్లే మహబూబ్ నగర్ పురపాలకానికి పాక్షికంగా మన్యంకొండ నీటి శుద్ధి ప్లాంట్ నుండి సరఫరా అయ్యే మహబూబ్ నగర్, నారాయణపేట జిల్లాలోని 258 గ్రామాలకు, నారాయణపేట, మక్తల్, దేవరకద్ర పురపాలకాలకు పూర్తిగా నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ ఈ అసౌకర్యాన్ని అర్థం చేసుకొని, తగిన జాగ్రత్తలు తీసుకొని, సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## గ్రామానికి అండగా నిలిచిన దాత



కృష్ణ నవంబర్ 23 (ప్రజాజ్యోతి) మండలం మురహరి దొడ్డి గ్రామంలో సొంత నిధులతో రోడ్డు మరమ్మతు లు చేస్తున్న గ్రామదాత దుకునంబాబు తన సొంత డబ్బులతో రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభించారు. గ్రామ రహదారి దెబ్బతిన దంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన దుకునాం బాబు, ప్రభుత్వ నిధులు అందుబాటులో లేకపోయినా గ్రామాభివృద్ధి కోసం స్వయంగా ముందుకు వచ్చారు. గ్రామ అభివృద్ధికి తన వ్యక్తిగత నిధులను విని యోగిస్తూ ప్రజలసమస్యలను పరిష్కరించేందుకు తీసుకున్న ఈ పదకాన్ని గ్రామస్తులు అభినందిస్తున్నారు. దుకునం బాబు సేవాభావం గ్రామంలో ప్రశంసల పూనకం రేపుతోంది గ్రామ ప్రజలు అభినందనలు. గ్రామాభివృద్ధికి నిజమైన సేవ ఇదే కృతజ్ఞతలు. గ్రామస్తులు, తెలిపారు

## ప్రమాదవశాత్తు గా మరణించిన కూలి



**కొల్లాపూర్ నవంబర్ 23 ప్రజా జ్యోతి** కొల్లాపూర్ పట్టణంలోని గృహ నిర్మాణం పనులు జరుగుతున్న కూలి పని చేయడానికి వెళ్లిన జలకం నరసింహా తండ్రి బాలి ఈశ్వరయ్య భార్య లక్ష్మి ఏజ్ 46 కొడుకు కూతురు ఉన్నారు వృత్తి చేపలు వేటాడడం చేపలు పడని సమయాలలో కూలి పని కి వెళ్లడం ఇలాంటి పనులు చేస్తూ ఉంటాడు అందులో భాగంగా బండల పనికి వెళ్లి మధ్యాహ్నం రెండు గంటల సమయం లో నిర్మాణం చేస్తున్న ఇంట్లో మొదటి అంతస్తుకు బండలు మోస్తూ ఉండగా కాలుజారి ప్రమాదవశాత్తు మెట్ల మీద నుండి జారీ క్రింద పడిపోవడంతో తోటి కూలీలు ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకువస్తుండగా మార్గమధ్యంలో మరణించినట్లు చూసిన తోటి లేబర్లు తెలిపారు.

## బీసీ చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమ భాస్కర్ గౌడ్ రాజీనామా

**కొల్లాపూర్ నవంబర్ 23 ప్రజా జ్యోతి.** పట్టణ కేంద్రం బీసీ చైతన్య వేదిక భవనంలో ప్రెస్ మీట్ సమావేశంలో బీసీ చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమ భాస్కర్ గౌడ్ రాజీనామా. ఆయన మాట్లాడుతూ ప్రధానంగా బీసీ సంఘాలలో ఐక్యత లేకపోవడం ప్రతి బీసీ సంఘం వేర్వేరు రాజకీయ పార్టీకి అనుబంధంగా ఉండటం మరియు బీసీ నాయకులు జిల్లాలో మండలాల్లో గ్రామాలలో పూర్తి స్థాయిలో ఏకతాటిపై రాకపోవడమే కారణాలు అని మాట్లాడారు ఐక్యతగా రాకపోవడమే ఉద్యమానికి ప్రధాన అడ్డంకిగా ప్రతి బీసీ సంఘం వేర్వేరు పార్టీకి అనుబంధంగా ఉండటం రాజకీయ రాబందులకు బలవుతున్న బీసీ బిడ్డలు ఒక యూనిటుగా బీసీ బిడ్డలు లేక అన్ని రాజకీయ పార్టీలు బీసీలను విభజించి పాలించి అణిచివేస్తున్న బడే రాజకీయవేతలు రాజకీయాలు ఇది ఒక నిదర్శనం. బీసీలను అన్నింటికీ ఒక తీర్మానం రాకపోవడం ఆయనను నిరాశపరిచింది. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ తీసుకురావడం ముఖ్యమైన విషయమైనప్పటికీ ఉద్యమం ప్రభావవంతంగా ముందుకు సాగలేక పోయిందని అభిప్రాయపడ్డారు. 46 జీవో ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలకు బీసీ రిజర్వేషన్లు తక్కువగా ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వం. కాన్స్టిట్యూషన్‌లో 50% మించకూడదు అనే ప్రమాణాన్ని చూపించడం సమాజానికి నష్టం చేస్తున్నదన్న భావన కలిగింది. అంబేద్కర్ ఓటు ద్వారానే చైతన్యం చేయాలి అని చెప్పిన నేపథ్యంలో ఈ సంఘాల ద్వారా స్పష్టమైన మార్పు సాధ్యం కావడం లేదని సోమ భాస్కర్ గౌడ్ అభిప్రాయపడ్డారు. ఆయన తన రాజీనామా లేఖను రాష్ట్ర అధ్యక్షుని జాతీయ అధ్యక్షునికి పంపినట్టు తెలియజేశారు. ఇతర వివరాలుఈ సంఘాలలో చైతన్యం లేకపోవడం చాలా బాధాకరమని, తన నిర్ణయానికి ముఖ్య కారణమని స్పష్టం చేశారు. తెలంగాణ బీసీ సంఘాల్లో గుణాత్మక చైతన్యం రావాల్సిన అవసరం చాలా ఉందని ఆవేదన వ్యక్తపరిచారుఈ విషయాలు తెలంగాణలోని బీసీ ఉద్యమాల్లో ఉన్న విభిన్నత పరస్పర అసమ్మతి గురించి స్పష్టంగా తెలియ జేస్తున్నాయి. రాజీనామా లేఖను బీసీ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడికి ఫ్యాక్స్ లో పంపిస్తున్నట్టు ప్రెస్ మీట్ సమావేశంలో వివరించారు.



## నూతన గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వెన్న ఈశ్వరప్ప

**గండీడ్ నవంబర్ 23(ప్రజా జ్యోతి)** జానంపల్లి గ్రామంలో ఈరోజు నిర్వహించిన నూతన గృహప్రవేశ కార్యక్రమానికి రాష్ట్ర ఓబిసి మోర్చ ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. గ్రామ ప్రజలు పారంపర్యరీతుల్లో స్వాగతం పలుకగా, ఈశ్వరప్ప కుటుంబ సభ్యులకు గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, గ్రామ అభివృద్ధి, సామాజిక సమైక్యత, మరియు బలహీన వర్గాల పురోగతికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. గ్రామ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, పరిష్కారానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చ అసెంబ్లీ కన్వీనర్ జయకుమార్ మల్లికార్జున్ సభ్యులు బంధుమిత్రులు గ్రామస్తులు పాల్గొనడం జరిగిం



## జిల్లా కాంగ్రెస్‌కు కొత్త ఊపు

### సంజీవ్ ముదిరాజ్‌కు శామ్యూల్ దాసరి అభినందనలు , కాంగ్రెస్ నూతన డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన క్రిస్టియన్ మైనారిటీ నాయకుడు శామ్యూల్ దాసరి

మహబూబ్ నగర్ నవంబర్ 23 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబాబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన సంజీవ్ ముదిరాజ్ కు నాయకులు, కార్యకర్తల శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో పట్టణ క్రిస్టియన్ మైనారిటీ ప్రెసిడెంట్ శామ్యూల్ దాసరి ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శామ్యూల్ దాసరి మాట్లాడుతూ, జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి సంజీవ్ ముదిరాజ్ నాయకత్వం మరింత సహాయకారిగా ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ విస్తరణ, మైనారిటీల అభ్యున్నతి దిశగా నూతన డీసీసీ అధ్యక్షుడు సమర్థంగా పనిచేస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ శామ్యూల్ దాసరి శుభాకాంక్షలను స్వీకరిస్తూ, అందరి సహకారంతో పార్టీని జిల్లా స్థాయిలో మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.



# ఘనంగా కార్తీక సప్తాంగం...



వెల్దండ (ప్రజా జ్యోతి) నవంబర్ 23: వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామంలో పవిత్ర కార్తీక మాసం సందర్భంగా కార్తీక మాసం నెల రోజులు గ్రామంలోని ప్రతి ఇంటిలో సాయంకాల భజనలు నిర్వహించి, ఆదివారం కార్తీకమాస సప్తాంగం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాతః కాల దేవతార్చన, ప్రత్యేక అలంకరణ, ప్రత్యేక పూజలు, అఖండ భజన చేసి, ఘనంగా పల్లకి సేవ, ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ తో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ కాయతి మోహన్ రెడ్డి, చంద్రారెడ్డి, సుధాకర్ రెడ్డి,దెంది సుధాకర్ రెడ్డి, జయంత్ రెడ్డి, లింగారెడ్డి, పాపిరెడ్డి, ధ్యాప వెంకట్ రెడ్డి, దెంది భూపాల్ రెడ్డి,చెన్నోజు అంజనా చారి, కొమ్మగోని వెంకటేష్ గౌడ్,మాడుగుల నారయ్య,రాంరెడ్డి,చెన్నోజు సత్యనారాయణ, వీరారెడ్డి, పబ్బు చక్రవర్తిగౌడ్,శేఖర్ రెడ్డి, గంగాపురం మల్లయ్య, కొమ్మగోని పాండు గౌడ్, పసుపుల రాఘవేంద్ర గుప్తా,దెంది వెంకట్ రెడ్డి,జక్కుల రమేష్, జక్కుల శ్రీను,ప్రసాద్,యాదవ రెడ్డి,గంగాపురం రామనాథం, వంశీధర్ రెడ్డి గ్రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెన్నచేడు గ్రామంలో సత్యసాయి బాబా శతజయంతి వేడుకలు

**గండీడ్ నవంబర్ 23(ప్రజా జ్యోతి)**
వెన్నచేడు గ్రామంలో ఆదివారం సత్యసాయి బాబా శతజయంతి వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులు 100వ జయంతిని విశేష ఉత్సాహంతో జరుపుకున్నారు.

ఉదయం సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం నగర సంకీర్తన, పల్లకీ సేవలు గ్రామమంతా ప్రతిధ్వనించాయి. సత్య సాయి శతజయంతి పురస్కరించుకొని ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించగా భక్తుల నినాదాలతో ప్రాంతం భక్తిమయంగా మారింది.

తరువాత నారాయణ సేవ, కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ వేడుకల్లో బుగ్గయ్య, కొట్టాల మల్లికార్జున్, ఎం. మహేందర్, బసప్ప, రాజశేఖర్, అనంతమ్మ, రాజేశ్వరమ్మ, బుజ్జి తదితర గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు



# ఘనంగా సత్య సాయిబాబా శత జయంతి వేడుకలు

## ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ : నవంబర్ 23ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని భగవాన్ సత్య సాయి మందిరంలో ఆదివారం సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని విశేష ద్రవ్యాలతో సామూహిక అభిషేక పూజలు నిర్వహించారు.శాసనసభ్యులు డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి కార్యక్రమాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో వస్త్రాలు,రగ్గులు పంపిణీ చేసారు. ఆసుపత్రి ఆవరణలో 1500 మందికి పైగా భక్తులకు ఏర్పాటు చేసిన అన్నప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు. సత్య సాయి సేవా సమితి కన్వీనర్ హకీం విశ్వప్రసాద్ సేవా కార్యక్రమాల విశిష్టత వెల్లదించారు.సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు హకీం మురళి, ప్రధాన కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య చేతుల మీదుగా ఎమ్మెల్యేకు సన్మానం చేశారు.సాయి భజనలు,సామూహిక పూజలు భక్తులను ఆకట్టుకున్నాయి.బాల వికాస్ విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలు ఆకర్షణగా నిలిచాయి.బాబా వేషధారణలో కేక్ కట్ చేసారు. ఆలయ పూజారి రాజశేఖర్ శర్మ,వివిధ విభాగాల కన్వీనర్లు మహా మంగళ హారతి సమర్పించారు. ఈ వేడుకలలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనం.

# రక్తదానం మహాదానం




## అన్ని దానాలలో కెల్లా గొప్పదానం రక్తదానం...

## తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి...

## ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు...

## కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు,పండ్లు పంపిణీ...

**కల్వకుర్తి నవంబర్ 23(ప్రజా జ్యోతి):**
అన్ని దానాలలో కెల్లా గొప్పదానం రక్తదానమని ఆరోగ్యవంతులైన ప్రతిఒక్కరు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్,లు కోరారు. ఆదివారం మాజీ ఐపీఎస్ అధికారి,స్వేరోస్ వ్యవస్థాపక అధ్యక్షుడు,బిఆర్ఎస్ పార్టీ ప్రధానకార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు (ప్రతిజ్ఞ దివాస్) సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి సహకారంతో స్వేరోస్ కల్వకుర్తి డివిజన్ కమిటీ సభ్యులతో స్వేరోస్ ఫౌండేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్,లు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం పట్ల ఉన్న అపోహాలను తొలగించడానికి యువత రక్తదానం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని అన్నారు.నేడు సమయానికి రక్తం అందక ఎంతోమంది ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.యువత, స్వచ్ఛంద సంఘాలు విరివిరిగా రక్తదాన శిబిరాలను నిర్వహించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా స్వేరోస్ కల్వకుర్తి డివిజన్ నాయకులు కేక్ కట్ చేసి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్లు,బెడ్ షిట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రక్తదాన శిబిరంలో 200 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసినట్లు స్వేరోస్ కల్వకుర్తి డివిజన్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్ తెలిపారు. కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సింగం విజయ్ గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్,మాజీ సర్పంచులు ఎముక జంగయ్య,సుశీల,మేకల శ్రీనివాసులు, లయన్స్ క్లబ్ కల్వకుర్తి అధ్యక్షుడు చిగుళ్లపల్లి శ్రీధర్,నాయకులు తలసాని కృష్ణారెడ్డి, గుమ్మకొండ రాజు, దారమోని గణేష్, లింగం,స్వేరోస్ ఫౌండేషన్ సభ్యులు దుబ్బ నాగేష్, ముత్యాల రమేష్, పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు









## స్వేరో అనేది ఉద్యమం కాదు లక్షలాది విద్యార్థులకు ఆయుధం స్వేరో సమస్త సభ్యుడు విక్రమ్

**కొల్లాపూర్ నవంబర్ 23 ప్రజా జ్యోతి.**

డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆయన జన్మస్థలం జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం లో 1967 సంవత్సరం నవంబర్ 23న జన్మించారు ఆయన తల్లిదండ్రులు ఆర్ఎస్ ప్రేమమ్మ భర్త ఆర్ఎస్ సవరన్న దంపతులకు జన్మించారు. ఆయన తెలంగాణ గురుకుల పాఠశాలలకు సెక్రెటరీగా విధులు నిర్వహించి లక్షలాది మంది బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులు విదేశాలలో ఇంజనీర్లు డాక్టర్లు లాయర్లు పైలెట్ డ్రైవర్లు అనేక జాబులు చేస్తున్నారు అంటే కారణం వారు విద్యార్థులకు జ్ఞాన జ్యోతిని బోధించి జీవితంలో వెలుగు నింపిన ఆయుధమే స్వేరో గురుకుల పాఠశాల విద్యార్థుల జీవితాలను వెలుగులోకి తీసుకువచ్చిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ ప్రవీణ్ కుమార్. ఆయన భోజన సమాజ్ పార్టీకి 2024 మార్చి 16న రాజీనామా చేసి ఆ తర్వాత భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు ఆయనకు నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యుని అవకాశం భారత రాష్ట్ర సమితి పార్టీ అధినేత కేసిఆర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 2024 ఎన్నికల్లో భాగంగా నాగర్కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఆయన పోలీస్ డిపార్ట్మెంట్లో తెలంగాణ అడిషనల్ డీజీపీగా కొనసాగి ఇంకా పదవి కాలము ఉన్నా కూడా బడుగు బలహీన పేద విద్యార్థులకు నేను ఏదో ఒకటి చేయాలనే సిద్ధంతో గోలు పెట్టుకొని గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థులను సమీకరించి స్వేరో నెట్వర్క్ సంస్థను ఏర్పాటు చేసి అక్కడినుండి మళ్లీ నేను బడుగు బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాధికారంగా ప్రతి ఒక్కరు ఎదగాలని సంకల్పంతో ముందడుగు రాజకీయానికి వేశారు. బహుజన సమాజ్ పార్టీ ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి సమక్షంలో రాజకీయ రంగ ప్రవేశం మొదలుపెట్టి బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టి తెలంగాణ రాష్ట్రంలో బహుజన సమాజ్ పార్టీని మరింత జోష్ పెంచి. అక్కడి నుండి అనంతరం ఇక్కడ ఈ పార్టీలో ఉంటే

నేను నా జాతికి ఏమి చేయలేనేమో అని బహుజన సమాజ్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు 2024 ఎన్నికల్లో భాగంగా నాగర్కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పార్టీ అవకాశమిచ్చింది. పార్టీలు నాటి నుండి నేటి వరకు టిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నారు బాల్యం,విద్యాభ్యాసంలో రేపల్లె శివప్రవీణ్ కుమార్ అలియస్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ 1967 నవంబర్ 23న తెలంగాణలోని జోగులాంబ గద్వాల జిల్లాలోని అలంపూర్ లో జన్మించాడు. ఆయన తల్లిదండ్రులు ఆర్ఎస్ ప్రేమమ్మ–బీఆర్ సవరన్న. ఇక ప్రవీణ్ కుమార్ బాల్యమంతా నల్లమల అడవి ప్రాంతంలోనే సాగింది.ఆయన పాఠశాల విద్య స్థానిక జిల్లాలోనే సాగింది ఆ తరువాత హైదరాబాద్ రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి వెటర్నరీ సైన్స్ లో మాస్టర్స్ పూర్తి చేశారు.ఆ తరువాత అమెరికాలోని హార్వర్డ్ మసాచుసెట్స్ వర్సిటీల్లో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్లో మాస్టర్స్ చేశాడు.పోలీసు ఆఫీసర్ గా ఉమ్మడి రాష్ట్రంలోని కరీంనగర్, అనంతపూర్ జిల్లాలకు ఎస్పీగా, హైదరాబాద్లో డీసీపీ క్రైమ్, జాయింట్ సీపీ స్పెషల్ బ్రాంచ్, తర్వాత గురుకుల సొసైటీకి కార్యదర్శిగా పనిచేశారు. ఇందులో ముఖ్యంగా 2001 నుంచి 2004 వరకు కరీంనగర్ జిల్లా ఎస్పీగా పని చేసినప్పుడు ఆయనకు ఎనలేని గుర్తింపు లభించింది అందుకు కారణం ఏమిటంటే ఒకవైపు నక్షలిజాన్ని అణిచివేసేందుకు చర్యలు తీసుకుంటూనే మరోవైపు సంక్షేమ కార్యక్రమాల్ని చేపట్టారు.ప్రభుత్వ ఉపాధ్యాయులు పనిచేస్తున్న గ్రామంలోనే ఉండాలంటూ ఆయన ఇచ్చిన నినాదం గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు.తల్లిదండ్రులను ఎంతగానో ప్రభావితం చేసింది గురువా మా ఊర్లోనే ఉండుఅన్న నినాదం జిల్లావ్యాప్తంగా ఉద్యమంగా మారింది భూమి లేని నిరుపేదలకు భూ పంపిణీ చేయడంలోనూ కీలక పాత్ర పోషించారు. పోలీస్ వెబ్ సైట్ ఇక హైదరాబాద్ పోలీస్ నేర విభాగంలో డీసీపీగా పని చేస్తున్నప్పుడు పెరుగుతున్న సైబర్ నేరాలను దృష్టిలో ఉంచుకొని సీసీఎస్లో సైబర్ క్రైమ్ సెల్ ఏర్పాటు చేయడంతో పాటు ఓ ఠాణా కావాలంటూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు వీటి ఆధారంగా తర్వాత కాలంలో హైదరాబాద్ సైబరాబాద్లకు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేశారు అలాగే

పోలీస్ వెబ్సైట్ ప్రారంభానికి కూడా ప్రవీణ్ కుమార్ విశేషమైన కృషి చేశారు.

### స్వేరోస్ ఏర్పాటు

గురుకులాల్లో చదివిన పూర్వ విద్యార్థులతో స్వేరోస్ సోషల్ వెల్ఫేర్ సంస్థను ఏర్పాటు చేశారు సోషల్ హెల్పర్ అంటే ఏరోస్ ఈ సంస్థ ద్వారా గురుకులాల్లో చదువుకుంటున్న విద్యార్థుల శ్రేయస్సు కోసం విరాళాలు సేకరించడం వారి అభ్యున్నతికి క్రుషి చేయడం దీని ముఖ్య ఉద్దేశం స్వేరోస్ కేవలం విద్యార్థుల అకడమిక్స్పై మాత్రమే దృష్టి పెట్టలేదు. కళలు, సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు, ఆటలలో విజయం సాధించడానికి తోడ్పాటు అందించింది

ఉద్యోగానికి రాజీనామా

అయితే 2020 జూన్ లో ప్రవీణ్ కుమార్ ఐజి పదవి నుండి అడిషనల్ డైరెక్టర్గా పదోన్నతిని పొందాడు తన 26 ఏళ్ల సుదీర్ఘ పోలీస్ ప్రస్థానం తర్వాత ప్రవీణ్ కుమార్ రాజకీయాల్లో చేరి ప్రజలకు సేవ చేయాలనే సత్సంకల్పంతో తన ఉద్యోగానికి రాజీనామా చేయాలని భావించారు ఈ క్రమంలో 2021 జూలై 19న ఆయన తన ఉద్యోగానికి స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు.

రాజకీయ జీవితం

దళితులు, బహుజనులు రాజకీయ అధికారాన్ని సాధించేందుకు కృషి చేసే సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో 8 ఆగస్టు 2021న బహుజన్ సమాజ్ పార్టీలో చేరారు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం పోరాటం చేశారు 2023 శాసనసభ ఎన్నికలలో భాగంగా ఆయన సిర్పూర్ నియోజకవర్గం నుండి పోటీ చేశారు కానీ ఎన్నికల్లో కేవలం 40 వేల ఓట్లు మాత్రమే పొంది ఓటమి పాలయ్యారు.దీంతో బహుజన్ సమాజ్ పార్టీ బీఎస్పీ.కి 16 మార్చి 2024న పార్టీకి రాజీనామా చేసిన ఆయన ఆ తరువాత భారత రాష్ట్ర సమితిలో చేరారు. 2024 ఎన్నికల్లో భాగంగా నాగర్కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్కుమార్కు పార్టీ అధినేత కేసీఆర్ గ్రీన్సిగ్నల్ ఇచ్చారు